జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
జన శ్రేయస్సే మా బాధ్యత

విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 297, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -01 - మార్చి - 2025
Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఉద్యోగుల తొలగింపులపై ట్రంప్ కు షాక్ ఇచ్చిన కోర్టు

ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు

తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య



అమెరికా అధ్యక్షుడికి వరుసగా కోర్టుల్లో ఎదురుదెబ్బలు

నేషనల్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ఫెడరల్ జడ్జి షాక్ ఇచ్చారు. ఉద్యోగుల తొలగింపులపై సంచలన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీలు నియమించుకున్న ఉద్యోగులను తొలగించే హక్కు

## ఎస్సీ కమీషన్‌లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయండి



న్యూఢిల్లీ: జాతీయ ఎస్సీ కమీషన్‌లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పోస్టులను భర్తీ చేసి దళితుల హక్కులు, ప్రయోజనాలను కాపాడాలని ఆయన ప్రధాని మోదీని కోరారు. పోస్టులను ఖాళీగా ఉంచడమంటే.. అది బీజేపీ ప్రభుత్వ దళిత వ్యతిరేక మైండ్‌సెట్‌ను స్పష్టం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

## జనరల్ టికెట్లనూ ఆన్ లైన్ లో తీసుకోవచ్చు..

## 3 శాతం క్యాష్ బ్యాక్ కూడా ఇస్తున్న రైల్వే



యూటీఎస్ యాప్ తో అవకాశం కల్పించిన రైల్వే శాఖ

జనరల్ బోగీ టికెట్ల కోసం హైరానా పడక్కర్లేదంటున్న అధికారులు

మొబైల్ ద్వారానే టికెట్ తీసుకోవచ్చని వివరణ

## ఆస్తి పన్ను చెల్లించకుంటే అంతే.. ఆస్తులు సీజ్ చేస్తున్న జీహెచ్ఎంసీ



ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2 వేల కోట్లు వసూళ్లే టార్గెట్

మొండి బకాయిదారులపై జీహెచ్ఎంసీ కొరడా

ఇప్పటికే 200 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసిన అధికారులు

హైదరాబాద్, : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పేరుకుపోయిన పన్ను బకాయిలపై

## ఉచిత బస్సేదీ ? నిరుద్యోగ భృతెక్కడ ?

## బడ్జెట్ పై వైసీపీ ఫైర్..!




వివరాలు 2లో..

రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని వైసీపీ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం

ప్రభుత్వం ప్రజలను మళ్ళీ మోసం చేసింది

అమరావతి,:ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ పై వైసీపీ మండిపడింది. ఈ మేరకు రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని వైసీపీ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాన్ని దూషించడం, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు

## పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం


## కేడర్ కు చంద్రబాబు వార్నింగ్

- పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు
- నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి
- ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు
- అనవసర విషయాలపై మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరిక
- కొత్తవాళ్లు తన మైండ్ సెట్ గురించి తెలుసుకోవాలని సూచన



అమరావతి,: పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని...

## హరీశ్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నలు



- రాజకీయ దురుద్దేశంతో హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారన్న జూపల్లి
- పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టును ఎందుకు పెండింగులో పెట్టిందని ప్రశ్న
- ప్రకృతి విపత్తులను రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శ

హైదరాబాద్, : ఎస్ఎల్బీసీ ప్రమాదంపై

## దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- మన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది..
- ఈ ప్రదర్శనకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు
- దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది
- నోబెల్ గ్రహీత రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం



గచ్చిబౌలి: కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జాతీయ సైన్స్‌డే సందర్భంగా తాను కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేసినట్టు చెప్పుకొచ్చారు. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని కోరారు. మరోవైపు.. దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జాతీయ సైన్స్‌డే సందర్భంగా డీఆర్‌డీవో విజ్ఞాన్ వైభవ్ ప్రదర్శన జరుగుతోంది. ఈ ప్రదర్శనకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. సర్ సీవీరామన్.. ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. నోబెల్ గ్రహీత రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. నేను కూడా సైన్స్ విద్యార్థినే.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశాను. ఇంతటి విద్యార్థిసందోహాన్నిఉద్దేశించిప్రసంగించడం

## పింకు బుక్‌ను మెయింటెన్ చేస్తున్నాం.. తస్మాత్ జాగ్రత్త.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక



ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచన

బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తాం

కొల్లాపూర్,: బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని టైం వచ్చిన రోజున వారి సంగతి తేలస్తామని ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్...

## మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!

- ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

వివరాలు 2లో..



అమరావతి,: రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చేపలు కీలక నిర్ణయాలు

## ఇది కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర: కేశినేని నాని



- విజయవాడ లయోలా కాలేజీలో అవకతవకలు అంటూ పత్రికా కథనం
- లయోలా కాలేజీ వంటి విద్యాసంస్థలు ఏ ఒక్క వర్గానికో చెందవన్న కేశినేని నాని
- ఓ లక్ష్యంతో లయోలా కాలేజీపై దుష్ప్రచారం చేస్తున్నట్టుందని వెల్లడి

## ఆ విషయం తొలి బడ్జెట్ తోనే నిరూపించుకున్నారు

## ఏపీ బడ్జెట్ పై షర్మిల స్పందన



- రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్ ప్రకటన
- ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని బడ్జెట్ తో నిరూపితమైందన్న షర్మిల
- అంకెల గారడీ-అభూతకల్పన అంటూ విమర్శలు
- పలు ఎన్నికల హామీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని ఆరోపణ

అమరావతి,: సీఎం చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం నేడు రూ.3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఉద్యోగుల తొలగింపులపై ట్రంప్ కు షాక్ ఇచ్చిన కోర్టు

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వంలోని వివిద ఏజెన్సీలు నియమించుకున్న ఉద్యోగులను తొలగించే హక్కు ట్రంప్ సర్కారుకు లేదని స్పష్టం చేశారు. ఆయా ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఖర్చులను, దుబారాను తగ్గించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలని ట్రంప్ సర్కారు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ని ఏర్పాటు చేసిన ట్రంప్ దానికి ఎలాన్ మస్క్ ను సలహాదారుగా నియమించారు. డోజ్ ఇటీవల ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీలకు చెందిన ఉద్యోగులపై వేటు వేసింది. మాస్ ఫైరింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఉద్యోగులు కోర్టులను ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన జడ్జి తాజాగా ఉద్యోగులకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఉద్యోగుల నియామకాలు, తొలగింపుల అధికారం ఆయా ఏజెన్సీలకు మాత్రమే ఉందని, డోజ్ జారీ చేసిన తొలగింపుల ఉత్తర్వులు చెల్లవని స్పష్టం చేశారు. కాగా, ట్రంప్ కు కోర్టుల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. శరణార్థులకు ఆశ్రయం కల్పించబోమని ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులను కోర్టు బ్లాక్ చేసింది. బర్త్ రైట్ సిటిజన్ షిప్ ను రద్దు చేస్తూ ట్రంప్ సంతకం చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను మరో కోర్టు సస్పెండ్ చేసింది. తాజాగా ఉద్యోగుల మాస్ ఫైరింగ్ ఉత్తర్వుల విషయంలోనూ కోర్టు అభ్యంతరం తెలిపింది.

## ఎస్సీ కమీషన్‌లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

మొదటి పేజి తరువాయి

పోస్టులను ఖాళీగా ఉంచడమంటే.. అది బీజేపీ ప్రభుత్వ దళిత వ్యతిరేక మైండ్‌సెట్‌ను స్పష్టం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ఎస్సీ కమీషన్ అనేది ఓ రాజ్యాంగ సంస్థ అని, దాన్ని బలహీనపరచడం అంటే, రాజ్యాంగంపై దాడి చేయడమే అని, దళితుల సామాజిక హక్కుల్ని కాలరాసినట్లు అవుతుందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కావాలనే ఎస్సీ కమీషన్‌లో ఉన్న ఖాళీలను నింపడం లేదన్నారు. ప్రస్తుతం ఏడాది కాలం నుంచి ఎస్సీ కమీషన్‌లో రెండు కీలక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సీ కమీషన్‌లో వ్యక్తులు లేకుంటే, అప్పుడు ప్రభుత్వంలో ఎవరు దళితుల ఆవేదన గ్రహిస్తారని రాహుల్ ప్రశ్నించారు. వాళ్లు ఇచ్చే ఫిర్యాదులపై ఎవరు చర్యలు తీసుకుంటారని అడిగారు. ఎస్సీ కమీషన్‌లో తక్షణమే పోస్టులను భర్తీ చేయాలని, అప్పుడే ఆ సంస్థ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఎస్సీ కమీషన్ అధిపతిగా కిషోర్ మక్వానా ఉన్నారు. దాంట్లో వైస్ చైర్మెన్, ఓ సభ్యుడి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

### జనరల్ టికెట్లనూ ఆన్ లైన్ లో తీసుకోవచ్చు..

## 3 శాతం క్యాష్ బ్యాక్ కూడా ఇస్తున్న రైల్వే

**న్యూఢిల్లీ,:** రైల్వే స్టేషన్లలో జనరల్ టికెట్ల కోసం రద్దీ ఏ స్థాయిలో ఉంటుందో చెప్పక్కర్లేదు. చాంతాడంత క్యూలలో నిలుచుని టికెట్ తీసుకునేసరికి ఎక్కాల్సిన రైలు వెళ్లిపోయిన సందర్భాలు కూడా వుంటాయి. దీనికి పరిష్కారంగా రైల్వే శాఖ పెద్ద స్టేషన్లలో ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్ లను ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్ వంటి పెద్ద స్టేషన్లలో ఈ వెండింగ్ మెషిన్ల వద్ద కూడా ఎప్పుడు చూసినా పెద్ద గుంపే ఉంటుంది. ఈ క్రమంలోనే అన్ రిజర్వ్ డ్ టికెటింగ్ సిస్టం (యూటీఎస్) యాప్ సదుపాయాన్ని వినియోగించుకోవాలంటూ రైల్వే శాఖ సూచిస్తోంది. 2016 లోనే ఈ యాప్ ను రైల్వే అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా ఈ యాప్ వినియోగాన్ని పెంచాలనే ఉద్దేశంతో 3 శాతం క్యాష్ బ్యాక్ కూడా ప్రకటించింది. జనరల్ టికెట్లను మొబైల్ ఫోన్ ద్వారా కొనుగోలు చేసే సదుపాయం కల్పించడమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశం. తొలుత జంట నగరాలలోని 26 సబర్బన్ స్టేషన్లకు పరిమితమైన ఈ యాప్ 2018 జులైలో అన్ని స్టేషన్లను కవర్ చేసేలా అభివృద్ధి చేసినట్లు అధికారులు తెలిపారు. జనరల్ టికెట్లతో పాటు ప్లాట్ ఫాం టికెట్లను కూడా ఈ యాప్ ద్వారా కొనుగోలు చేయొచ్చని చెప్పారు. ప్రయాణికులకు సులువుగా ఉండేందుకు ఆర్-వాలెట్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, ఇంటర్నెంట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ మోడ్‌ల ద్వారా టికెట్ డబ్బులు చెల్లించే అవకాశాన్ని ఈ యాప్ కల్పిస్తుంది. ఆర్ వాలెట్ లో రూ.20 వేల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం కూడా ఉందని రైల్వే అధికారులు తెలిపారు. వాలెట్ ద్వారా కొనుగోలు చేసే టికెట్లపై 3 శాతం క్యాష్ బ్యాక్ సదుపాయం ఉందన్నారు. ఇంటి నుంచే జనరల్ టికెట్ కొనుగోలు చేయడానికి యూటీఎస్ యాప్ ఉపయోగపడుతుందని అధికారులు చెప్పారు. మొబైల్ లో ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని టికెట్ కొనుగోలు చేయవచ్చన్నారు. యాప్ డౌన్ లోడ్ చేసుకునే ఉద్దేశం లేకపోతే, రైల్వే స్టేషన్లలోని టికెట్ కౌంటర్ వద్ద ఉన్న యూటీఎస్ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి కూడా టికెట్ కొనుగోలు చేసే వీలును కల్పించినట్లు వివరించారు.

## హరీశ్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నలు

**హైదరాబాద్, :** ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుకు ప్రశ్నలు సంధించారు. ఈ ప్రమాదం వ్యవహారంలో రాజకీయ దురుద్దేశంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పెండింగులో ఎందుకు పెట్టిందో చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హరీశ్ రావును తాను సూటిగా ప్రశ్నిస్తున్నానని, ఈ సొరంగాన్ని 200 మీటర్లు తవ్వి మిగతా దానిని ఎందుకు వదిలేశారు? తక్కువ లాభం వస్తుందనే దీనిని మధ్యలో వదిలేశారా? ఈ సొరంగం నిర్మాణం పూర్తైతే కాంగ్రెస్‌కు పేరు వస్తుందనా? ఎందుకు రాజకీయాలు చేస్తున్నారని మూడు ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ నేతలు ప్రకృతి విపత్తులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఎంతో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఎందుకు పెండింగులో పెట్టారని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని వ్యాఖ్యానించారు. అద్భుతం జరిగితే తప్ప సొరంగంలో చిక్కుకున్న 8 మంది బతికే అవకాశం లేదని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

### ఆస్తి పన్ను చెల్లించకుంటే అంతే..

## ఆస్తులు సీజ్ చేస్తున్న జీహెచ్‌ఎంసీ

**హైదరాబాద్, :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పేరుకుపోయిన పన్ను బకాయిలపై జీహెచ్‌ఎంసీ అధికారులు దృష్టి సారించారు. మొండి బకాయిదారులపై కొరడా ఝళిపిస్తున్నారు. తొలుత నోటీసులు జారీ చేసి, అప్పటికీ స్పందించకుంటే ఆస్తులను సీజ్ చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా (మార్చి 31) రూ.2 వేల కోట్లు వసూలు చేయాలని టార్గెట్ పెట్టుకుని, ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు రూ.1500 కోట్లకు పైగా ఆస్తి పన్ను వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. టార్గెట్ చేరుకోవడానికి రూ.6 లక్షలకు పైగా బకాయిలు ఉన్న వారికి డిస్ట్రెస్ వారెంట్ నోటీసులు జారీ చేశారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ పన్ను వసూళ్లలో వేగం పెంచారు. నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పొంది, వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారికి భారీ మొత్తంలో జరిమానా విధిస్తున్నారు. కాగా, జీహెచ్‌ఎంసీకి ఆస్తి పన్ను బకాయిపడ్డ వాటిలో పలు ప్రభుత్వ భవనాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. పన్ను చెల్లించని రూ.200 కోట్ల ఆస్తులను సీజ్ చేసిన బల్దియా.. ఎగవేతదారులపైనా ప్రత్యేక దృష్టి సారించింది. మరోవైపు, కోట్ల రూపాయల బకాయిలున్న యజమానులు వన్ టైమ్ సెటిల్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు.

## ఉచిత బస్సేదీ ? నిరుద్యోగ భృతెక్కడ ?

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వాన్ని దూషించడం, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ లను పొగడ్తలతో ముంచెత్తడానికే ఈ బడ్జెట్ తెచ్చినట్లు ఉందన్నారు. ఎన్నికల హామీల అమలుకు సంబంధించిన అంశాలు లేకుండా, అరకొర కేటాయింపులతోనే బడ్జెట్ ను ఆత్మస్తుతి-పరనిందతో ముగించారని ఆరోపించారు. గత ప్రభుత్వాన్ని దూషిస్తూ,సీఎం, ఆయన తనయుడిని ప్రశంసలతో ముంచెత్తుతూ... కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. చట్టసభల్లో సభ్యుడుగా సుదీర్ఘ అనుభవం ఉందని, ఎప్పుడూ ఇలా పొగడ్తలతో బడ్జెట్ ను ముంచేయడం చూడలేదని ఆయన పేర్కొన్నారు. ఈ సంప్రదాయం కొత్తగా ఉందన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు ఇన్నిసార్లు చంద్రబాబు, లోకేష్ లను పొగిడారో అర్థం కాలేదన్నారు. ఎన్నికల హామీలపై మాత్రం కేటాయింపులు లేవన్నారు. ప్రభుత్వం ప్రజలను మళ్ళీ మోసం చేసిందని, సూపర్ సిక్స్ అంటూ గొప్పగా ప్రజలను నమ్మించారని బొత్స ఆరోపించారు. మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు, నిరుద్యోగులకు రూ.3000 భృతి, రైతులకు రూ.20వేల భరోసా అన్నారు కానీ వాటికి చేసిన కేటాయింపులు అరకొరగానే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 81 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, వారికి తల్లికి వందనం ఇవ్వాలంటే దాదాపు రూ.12వేల కోట్లు అవసరమన్నారు. కానీ కేటాయింపులు చూస్తే కేవలం రూ.9,400 కోట్లు మాత్రమే అన్నారు. రాష్ట్రంలో కింద 52 లక్షల మందికి మా ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చామని,ఇవాళ అంతమందికి ఇరవై వేల చొప్పున సుమారు రూ.12వేల కోట్లు అవసరమని బొత్స తెలిపారు. కానీ బడ్జెట్ లో కేటాయించింది నామమాత్రమే అన్నారు. మహిళలకు అట్టహాసంగా ఉగాది నుంచి ఉచిత బస్సు అన్నారని, దీనిపై ఎక్కడా ప్రస్తావనే లేదన్నారు. ఇక మూలధన వ్యయంపై పొంతన లేకుండా చూపించారని విమర్శించారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వంలో రూ.3000 కోట్లు మార్కెట్ ఇంట్రవెన్షన్ కింద నిధిని ఏర్పాటు చేసి, రైతులను ఆదుకున్నాం. ఈ కూటమి ప్రభుత్వంలో కేవలం రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారని,ఇదేనా రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ప్రేమ అని ప్రశ్నించారు. బడ్జెట్లో ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవని మరో వైసీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ఆరోపించారు. అలాగే కూటమి ప్రభుత్వం మహిళలను వంచించిదని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తెలిపారు. సంక్షేమానికి కేటాయింపులు ఏవని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసిందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతామని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్...

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చేపలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది. ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

# పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం

మొదటి పేజి తరువాయి





పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సంర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు. 2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు. ళ

### పింకు బుక్‌ను మెయింటెన్ చేస్తున్నాం..

## తస్మాత్ జాగ్రత్త.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. సింగోటంలో లింగాకారంలో లక్ష్మీనరసింహస్వామి వారు ఉండడం అన్నది చాలా ప్రత్యేకమైనటువంటి క్షేత్రంగా గమనిస్తూ ఉన్నాము. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకమైన క్షేత్రం కోసం కేసీఆర్ రూ. 17 కోట్లు మంజూరు చేస్తే మరి ఆ దేవుడికి ఇచ్చిన డబ్బులు కూడా జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయడం అన్నది దౌర్భాగ్యం అన్నారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలి. దానివల్ల ప్రజలకు లాభం జరగాలి. కానీ ఏదో ప్రజల మీద కక్ష కట్టినట్లు దేవుడిపై కక్ష కట్టి కేసీఆర్ ఇచ్చినటువంటి రూ. 17 కోట్లను క్యాన్సిల్ చేయించడం చాలా దారుణమన్నారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడ్డటువంటి ఏ నాయకుడైనా సరే ఒక ఫేస్‌బుక్‌లో చిన్న పోస్టులు పెట్టిన లేకపోతే ఏదైనా నిలబడి ప్రశ్నించిన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి ఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని చంపడం కూడా జరిగింది. అయినప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కూడా పోలీస్ వాళ్ళ కేసు మీద పురోగతి లేకపోవడం అన్నది చాలా దారుణమని కేవలం ప్రభుత్వానికి హంతకులకు కొమ్ముగాస్తున్నారు తప్పితే ప్రజల పక్షాన మీరు నిలబడలేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతోపాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతుంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి ఎక్కడ కూడా కనబడడం లేదు.. పదేపదే ప్రభుత్వం ఊదరగొడుతూ రైతుబంధు రుణమాఫీ అని చెప్పారు. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు జరగలేదు. జనవరి 26 తేదీలోపు టకీటకీ మని రైతు భరోసా డబ్బులు పడతాయన్నారు. ఇప్పుడు మళ్లీ మార్చి 30 అని చెప్తున్నారు. కనీసం ఆ తేదీలోపైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వము రైతులను, విద్యార్థులను ఆదుకుంటలేదన్నారు. ఇతర పార్టీ నాయకులపై కక్ష కట్టి వారిపై ఆగడాలకు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి కొట్లాడి తెలంగాణను తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే ఏమొస్తుందన్నారు. ముఖ్యమంత్రి మీ మహబూబ్‌నగర్ జిల్లా గడ్డ మీద నుంచి చెప్తున్నాను. మేము కూడా పింకు బుక్ మెయింటెన్ చేస్తాము. కార్యకర్తలపై నాయకులపై దాడి చేసిన వారి చిట్టా రాస్తాం మా టైం వచ్చినప్పుడు చెప్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్, దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది



మొదటి పేజి తరువాయి

నేను కూడా సైన్స్ విద్యార్థినే.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశాను. ఇంతటి విద్యార్థిసందోహాన్ని ఉద్దేశించిప్రసంగించడం సంతోషంగా ఉంది. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిపై విద్యార్థులు అధ్యయనం చేయాలి. రక్షణ రంగంలో కూడా అనేక మార్పులు. మన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది అని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది. దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, హెచ్ఏఎల్, మిధాని వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయి. ఈ సైన్స్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు దేశ రక్షణ పట్ల అవగాహన కలుగుతుంది. ప్రస్తుతం యువత ఐటీ ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతోంది. సంప్రదాయ ఇంజినీరింగ్ విద్యపై కూడా విద్యార్థులకు అవగాహన పెంచాలి అంటూ కామెంట్స్ చేశారు.

## ఇది కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర

**అమరావతి,:** విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో అవకతవకలు...? స్వయంప్రతిపత్తి హోదా ముసుగులో అక్రమాలు జరిగాయా? త్రిసభ్య కమిటీ నిర్ధారణ, ఉన్నత విద్యాశాఖకు నివేదిక... అంటూ ఓ దినపత్రికలో వచ్చిన వార్తపై మాజీ ఎంపీ కేశినేని నాని స్పందించారు. ఒక నిర్దేశిత లక్ష్యంతో లయోలా కాలేజీపై దుష్ప్రచారం జరుగుతున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ వివాదం విద్యాసంస్థల అభివృద్ధికి సంబంధించి కాకుండా కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర అన్నది తన వ్యక్తిగత అభిప్రాయం అని వివరించారు. "మనకందరికీ తెలియాల్సిన విషయం ఏమిటంటే... లయోలా కాలేజీ వంటి విద్యా సంస్థలు ఏ ఒక్క వర్గానికో చెందవు. కుల, మత, రాజకీయాలు అనే చిన్న పరిమితులను దాటి సమాజ శ్రేయస్సు కోసం, దేశ శ్రేయస్సు కోసం, ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒత్తిళ్లకు లోనవకుండా లయోలా విద్యా సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. లయోలా కాలేజీ పూర్వ విద్యార్థిగా, 10 ఏళ్ల పాటు విజయవాడ ఎంపీగా పనిచేసిన వ్యక్తిగా... లయోలా కాలేజీ విజయవాడ ప్రాంత యువత భవిష్యత్తుకు కొన్ని శతాబ్దాల పాటు సేవలు అందించగలదు అని నమ్ముతున్నాను. ఇటువంటి సంస్థను అనవసర వివాదాల్లో ఇరికించవద్దు. లయోలా కాలేజీని నడుపుతున్న జెస్యూట్ ఫాదర్స్ అనే సంస్థ నిస్వార్థంగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా దేశ వ్యాప్తంగా 100 కు పైగా స్కూల్స్, సుమారు 25 కాలేజీలు, 4 విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తూ అనేక మంది విద్యార్థులకు విద్యా దానం చేస్తోంది. అంతర్జాతీయంగానూ పలు దేశాలలో అనేక విద్యా సంస్థలు నడుపుతోంది. కృష్ణా యూనివర్సిటీ నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ తాజాగా ఆంధ్ర లయోలా కళాశాలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన నివేదికను సమర్పించిందని వార్తలు వస్తున్నాయి. కానీ వాస్తవం ఏమిటంటే, ఆంధ్ర లయోలా కళాశాల సుదీర్ఘకాలంగా తన స్వయం ప్రతిపత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తోంది అనేది నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. నిజానికి, లయోలా కళాశాల వద్ద ఉన్న వసతులు, సౌకర్యాలు, అకడమిక్ స్టాండర్డ్స్ కృష్ణా యూనివర్సిటీ కంటే, అలాగే చాలా ప్రైవేట్ యూనివర్సిటీల కంటే చాలా చాలా మెరుగైనవే" అని కేశినేని నాని వివరించారు.

### ఆ విషయం తొలి బడ్జెట్ తోనే నిరూపించుకున్నారు

## ఏపీ బడ్జెట్ పై షర్మిల స్పందన

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్ తోనే నిరూపితమైందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్ అని విమర్శించారు. "కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం-కేటాయింపులు శూన్యం... అంతా అంకెల గారడీ-అభూత కల్పన... దశ దిశ లేని పస లేని బడ్జెట్ ఇది... రాష్ట్రం గుల్ల-బడ్జెట్ అంతా డొల్ల... ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు... సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు" అంటూ షర్మిల ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ లో విజన్ లేదు, విజ్ డమ్ లేదు... అంతా ఇంద్రజాలమే... మిషన్ లేదు మీనింగ్ లేదు... కేవలం మహేంద్రజాలమే అంటూ విమర్శించారు. "అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు వస్తుంది? రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి రూ.11 వేల కోట్ల నిధులు కావాల్సి ఉంటే... కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులు ఎదురుచూసేలా చేయడం అన్యాయం కాదా? గిట్టుబాటు ధర కోసం రైతులు అల్లాడుతుంటే ధరల స్థిరీకరణ కోసం రూ.300 కోట్లు ముష్టి వేయడం ద్రోహమే అవుతుంది. తల్లికి వందనం పథకంలోనూ కోత పెట్టారు. రాష్ట్రంలోని 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్లు కావాల్సి ఉంటే... బడ్జెట్ లో రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని బట్టి లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను భారీగా తగ్గించినట్టే కదా! దీపం-2 పథకానికి ఏడాదికి రూ.4,500 కోట్లు అవసరమైతే బడ్జెట్ లో రూ.2.601 కోట్లు కేటాయించారు. లబ్ధిదారుల సంఖ్య 1.5 కోట్లు అయితే, సగం నిధులే కేటాయించి ఎంతమేర లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టదలచుకున్నారు? ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టారు కానీ, రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి మనసు రాలేదు. మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకు రూ.1500 ఇస్తామన్నారు... ఇప్పుడా పథకాన్ని మాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు, జాబ్ కాలెండర్ ఊసే లేదు. బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్ర రాజధానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని భావించడం మీ అవివేకానికి నిదర్శనం. ప్రజలను మోసం చేసి... ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసిపూసి మారేడు కాయ చేశారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

ఉద్యోగ విరమణ పొందిన అధికారిని సన్మానించి, జ్ఞాపిక అందచేసిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 28. పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏ ఎస్ఐ ని శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన, ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ ని, కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన వి. వెంకటేశ్వర్లు ఏ ఎస్ఐ 1678, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం.1989 సంవత్సరంలో పోలీసు



డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి, ఏఎస్ఐ గా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో 35 సంవత్సరాల, 07 నెలల,12 రోజులు విధులు విజయవంతంగా నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవా చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో ఘనంగా సత్కరించిన అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందుతున్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. 1. జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మువ్వ సాయిబాబా 1993వ సంవత్సరంలో ఆఫీస్ సబార్డినేట్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఒంగోలు పిటిసి నందు, ఒంగోలు డిపిఓ నందు విధులు నిర్వహించారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ నందు విధులు నిర్వహిస్తూ ఈరోజు పదవి విరమణ పొందినారు. 2. బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి 1991లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. హైదరాబాద్ ఫస్ట్ బెటాలియన్ లో విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఒంగోలు లోనే ఏఆర్ విభాగానికి బదిలీ అయినారు. బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం బాపట్ల ఏఆర్ విభాగమునకు కేటాయించిబడినాడు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ స్థాయిలో ఈరోజు పదవీ విరమణ పొందినారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రంజాన్ మాసాన్ని పురస్కారించుకొని కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ లతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.రంజాన్ మాసంను పవిత్రంగా భావించి ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తారని, అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత మరియు



ఆరోగ్యం సమస్యల గురించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించే విధంగా చురుగ్గా, అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ మరియు సెహ్రీ (నమాజ్) సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి. అదేవిధంగా మసీదులు, ఈద్గాలు మరియు ఇతర ప్రదేశాల చుట్టూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు.రంజాన్ సందర్భంగా శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వారి సలహాలు మరియు సూచనలు జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలోఆర్డీవో వాసు చంద్ర, ఇన్చార్జి డిఎండబ్ల్యూఓ హనుమంతరావు, అడిషనల్ ఎస్పీ టి.వి. హనుమంతరావు, డిపిఓ జయసుధ, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్య, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , మెడికల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సైన్స్ లో ప్రతిభకనబరచాలి: ఏజీఎం శివ నాగరాజు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ డే దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం దాసం శివ నాగరాజు పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు అనంతరం విద్యార్థులు



తయారు చేసిన వివిధ సైన్స్ పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు విజ్ఞానాభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవి దేవి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు..

## పెన్షన్ల పంపిణీలు కూతమి నాయకులు పాల్గొనాలి- అనగాని

రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె నియోజకవర్గం లో 1 వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీలో టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీల నాయకులు అందరూ పాల్గొనగలరని మనవిమంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ నాయకులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలి. రాష్ట్ర/సెంట్రల్, పోలి?ట్బ్యూరో సభ్యులు, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు/ డివిజన్, వార్డు అధ్యక్షులు / క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్చార్జులు/ అబ్జర్వర్ ఇతర అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయగలరు.అని తెలియజేశారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సింగపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చిన్నారి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పేటప్పుడు వారు పడే కష్టాలు ఒక్కరోజులో మాకు అర్థమయ్యాయని అన్నారు. ఇకనుండి అల్లరి చేయకుండా ఉపాధ్యాయులు బోధించే పాఠాలను చక్కగా విని భవిష్యత్తులో వృద్ధిలోకి వస్తామని విద్యార్థులు అన్నారు.డీఈవో గా శివేశ్వర్ గౌడ్, ఎంఈవోగా అర్జున్ లు కార్ లో పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులుగా వరూధిని, ఉపాధ్యాయులుగా అఖిల్, గణేష్, వినోద్, శివ, స్పందన, కె. అవంతిక, జి. అవంతిక, ఝాన్సీ, అవినాష్, హర్షవర్ధన్, అటెండర్ గా వినోద్, పీఈటిగా గణేష్ లు బాధ్యతలను నిర్వర్తించారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు కళావతి, సంధ్య, ఏ ఏ పీ సి చైర్మన్ శిరీష, ఎం.రాఘవేందర్, కె.నరేష్, సురేందర్ గౌడ్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా..




రేపల్లె.(జనం రిపోర్టర్ ):రేపల్లె పురపాలక సంఘంలో ఈనెల 28వ తేదీన జరగవలసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనివార్య కారణాల కారణంగా వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలియజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశం జరుగుతున్నందున మరియు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా మున్సిపల్ సమావేశం జరపకూడదని నిబంధనలను అనుసరించి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ముందుగానే సమావేశం కోసం వచ్చిన కౌన్సిలర్లను వైస్ చైర్మన్ లను చైర్మన్ చాంబర్లోకి పిలిసి మున్సిపల్ సమావేశం వాయిదా వేయాలని వారికి తెలియజేయడంతో కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది

## కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన నారాయణ విద్యార్థులు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు చిలకలూరిపేట జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ ఛాంపియన్షిప్ -2025 కరాటే పోటీలలో తమ ప్రతిభ కనబరిచి విజేతలయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో మొదటి బహుమతి కాజా మొయిన్, రెండో బహుమతి సమీర్ ,చరణ్ సాయి, మూడో బహుమతి మహమ్మద్ మహిర్ గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను కోచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాలలో బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. రీజియన్ నాగరాజు, ప్రిన్సిపల్ భార్గవి దేవి, జోనల్ కోఆర్డినేటర్ బేబీ రాణి, తిరుమల రావు విద్యార్థులను అభినందించారు.

## వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ స్థాపన భూమి పూజ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆధునిక భారత పితామహులు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బోధిసత్వ ,పరమ పూజ, ఈ దేశంలో అంటరానితనాన్ని నిర్మూలన దిక్సూచి, ఈ దేశ అణగారిన కులాల వేగుచుక్క, ప్రపంచ జ్ఞాని, ఆసియా ఖండంలోని మొట్టమొదటి ఆర్థిక వేత్త, ఎన్నో దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఆర్థిక సూత్ర మెలుకువలు చూపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని వికారాబాద్ నడిబొడ్డున ఎన్నెపల్లి చౌరస్తాలో ఆవిష్కరించుకోవడానికి ఈరోజు భూమి పూజ



కార్యక్రమాన్ని విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో.పిల్లి కండ్ల ఆనంద్ మాదిగసంగీతం రాజలింగంజగదీష్ , రాంచందర్, పవన్, ఎస్ నరసింహులు మాజీ కౌన్సిలర్ రాములు తిమ్మని శంకర్ రాజు బూరుగుపల్లి ఎక్కామిడి నర్సింలు నర్సింగ్ పెద్ది అంజయ్య ఎర్రవల్లి రవీందర్ మిద్దె రాములు మల్లేష్జిమయూర్జిఆర్ మహిపాల్భూముల కృష్ణయ్యఅశోక్ఆనంద్ సర్పనపల్లిలింగం.కమిటీ సభ్యులతోపాటువివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు,బిజెపి జిల్లా అధ్యక్షులుడిసిసిబి బ్యాంక్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ శివారెడ్డి పెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ నాయక్ , మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ ,మాధవరెడ్డి, బంటారా మండల జడ్పిటిసి కోటపల్లి సంతోష రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేష్ కుమార్, బిజెపి నాయకులు వడ్ల నందు, ఉపాధ్యాయులు మహిపాల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ , టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు మాచారద హాస్పిటల్ యజమాని రాజశేఖర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై హారాలు అప్పులు వేసే ప్రమాదకరమైన బడ్జెట్



రేపల్లె (జనం రిపోర్టర్ ):రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వహామీలను విస్మరించే బడ్జెట్,భవిష్యత్తులో ప్రజలపై భారాలు,అప్పులు వేసే ప్రమాదకరమైన బడ్జెట్ ... సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ విమర్శించారులి బడ్జెట్ సందర్భంగా మాట్లాడుతూ 3.22లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్, రాష్ట్రాభివృద్ధి,ప్రజాసంక్షేమానికి తోడ్పడేదిగా లేదు.పైగా లక్షల కోట్లు అదనంగా అప్పు చేసే బడ్జెట్ లా ఉంది,80వేల కోట్లు ద్రవ్యలోటు ఉంది.దాన్ని పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉంది.పన్నులు ద్వారా ఆదాయం 14 వేల కోట్లు,పన్నేతర ఆదాయం 12 వేల కోట్లు పెంచి చూపడం ద్వారా ఇది ప్రజలపై భారాలు పెంచుతుంది లేదా అనుకున్న ఆదాయం రాలేదంటూ పథకాలకు కోతపెట్టే ప్రమాదముంది.ప్రభుత్వ హామీలు ఇచ్చిన పథకాలకు కేటాయింపులు చూపడంకోసం ఆచరణాత్మకం అయన ప్రతిపాదనలు లేవు,వ్యవసాయం,ఇరిగేషన్,సంక్షేమ కార్యక్రమాలకు గత బడ్జెట్ కన్నా పెరుగుదల కనిపించేలాగా ఉన్నది,కానీ టిడిపి కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న యువతకు నిరుద్యోగభృతి గురించి మాట మాత్రం ప్రస్తావించకపోవడం అన్యాయం,యువతను ఈ బడ్జెట్ నిరాశపరిచింది.ప్రతిపక్షంలో ఉండగా అనివర్గాలు ప్రజలకు న్యాయంచేస్తామని చెప్పి మొత్తం బడ్జెట్ లో విద్యరంగానికీ గతంలో 11.37% కేటాయిస్తే ఇప్పుడు తగ్గించి 10.8%కి, గతంలో వైద్యానికి 6.2% నుండి 5,98%కి తగ్గించారు,బడ్జెట్లో దాదాపు మూడో వంతు మొత్తం1.02 లక్షల కోట్లు అప్పుపైనే ఆధారపడిన స్థితి దీనితో ఏది ఎంత వరకు ఆచరణకొస్తుందో చెప్పలేని పరిస్థితి.ఈ బడ్జెట్ గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువగా అప్పుల ఊబి,ప్రజలాపై భారాల మోత తప్పని పరిస్థితిలగా ఉంది అని విమర్శించారు...

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):వికాస ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో సన్మాన గ్రహీతల సేవలను కొనియాడటం జరిగినది. ఆ కార్యక్రమములో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు, రెక్టార్ ప్రొఫెసవర్ కె. రత్నషీలా మని మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలంతో పాటు వికాస అధ్యక్షులు యన్. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జె. శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు డి. విజయ ప్రకాష్ బాబు, సంయుక్త కార్యదర్శి టి. వెంకటేశ్, కోశాధికారి కె. యేషయ్య మరియు కార్యనిర్వాహక సభ్యులు కె. శశిధర్, యన్. వెంకటేశ్వర్లు, యన్. శ్రీనివాస రావు, జి. శ్రీను మరియు పి. నాగరాజు హాజరయ్యారు.

# జియో ట్యాగ్ కలిగిన మగ్గాలను పరిశీలించి నజౌళి శాఖ అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు పథకానికి సంబంధించిన త్రి ఫ్ట్ ఫండ్ లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గత రెండు రోజులుగా కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా 390 మగ్గాలు ఉండగా 450 దరఖాస్తులు నేతన్న పొదుపు పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని అమరచింత కొత్తకోట తిప్పడం పల్లి కల్వకుర్తి మదనపురం గ్రామాలలో ఈ జియో ట్యాగ్ గల మగ్గాలు ఉన్నాయి. ఈ క్రమంలో జౌళి శాఖ అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి మహమ్మద్ షకీల్ దరఖాస్తులను రెండు రోజులపాటు ఇంటింటికి తిరిగి పరిశీలించారు. మగ్గానికి జియో ట్యాగ్ ఉండాలని ఆయన సూచించారు. అర్హులైన వారిని ఈ పథకానికి గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు రామలింగం చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ....

ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి....

ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి...

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 28.జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ పారంభోత్సవం




పెదకాకాని గుంటూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు శనక్కాయలు ఫ్యాక్టరీ రోడ్డు కనుమూరి హాస్పటల్ ఎదురుగా ఆర్ ఆర్ డిజిటల్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ని శుక్రవారం నూతనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా రబ్బాని మరియు రహీం మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల ఫ్లెక్సీ ప్రింటింగ్ మరియు ఎల్ఈడి బోర్డ్స్ , వినైల్ లామినేషన్, స్టార్ ఫ్లెక్సీ ,బ్యాక్ లిట్, ఐరన్ ఫ్రేమ్ వర్క్స్ మొదలగు అన్ని రకాల రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు మరియు అన్ని రకాల శుభకార్యాలకు సంబంధించి ఫ్లెక్సీలు , ఫ్లెక్సీ డిజైన్లు అతితక్కువ ధరల్లో అందిస్తామని గుంటూరు నగర ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు...

## స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ... గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 28. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు. స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్ మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరించే నేరమని, ఇచ్చుట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కాపుగొంపల్లిలో జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి బోరు ఏర్పాటు.

-జెకెసి ట్రస్ట్ చైర్మన్ డా.జమాల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు




ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం పంచాయతీ కాపుగొంపల్లిలో శుక్రవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి బోరును ఏర్పాటు చేశారు.వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్నందున మంచినీటి బోరు కావాలని జెకెసి ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను కాపుగొంపల్లి కాలనీ వాసులు కోరగా ఆయన సహృదయంతో స్పందించి బోరు ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా.జమాల్ ఖాన్ మాట్లాడుతూ..తాగునీటి బోర్ ను సద్వినియోగం చేసుకోవాలని,తాగునీటి బోరు మరమ్మతులు గురికాకుండా అందరికీ ఉపయోగపడేలా చూసుకోవాలని సూచించారు.తాగునీటి అవసరాలకు ఉపయోగపడే బోరు వద్ద పరిశుభ్రత పాటించాలని కోరారు.తమ అభ్యర్థన మేరకు ఇచ్చిన మాట ప్రకారం బోర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ జమాల్ ఖాన్ కి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టి రమేష్ బాబు,బొల్లా పుల్లయ్య,ఏపూరి వెంకన్న,కణితి మధు,దానే రాజు,ఎస్కే షాజహాన్,మందలపు సత్యనారాయణ,పాయం మాధవరావు,తోట వెంకటేశ్వరరావు,పరసిక నారాయణ,గొంది రాంబాబు, పాయం నాగరాజు,కొరసా రాంబాబు,గొంది రవి,ఎం శ్రీకాంత్,మాచినేని బద్రీనాథ్,పి సుమన్,గొంది బాలరాజు,పణి రాజు, ఆకుల నాగేంద్ర రావు,కె రామకృష్ణ,ఎం రమేష్,మొరంపల్లి నాగేష్,బుడగం హనుమంతు,పులి సుమన్,జెకెసి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న మహిళ పోలీస్ సిబ్బంది



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీస్ సిబ్బంది స్టేషన్కు వచ్చే ఫిర్యాదు బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని బాధితులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారని యువకుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అర్బన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా ఎస్ఐ స్థాయి అధికారి ఫిర్యాదు రాయమని మహిళా కానిస్టేబుల్ కు బాధ్యతను పురమాయించారు. ఈ నేపథ్యంలో మహిళా కానిస్టేబుల్ గంటల తరబడి వ్యక్తిగత ఫోన్లు మాట్లాడుకుంటూ కాలం వెళ్లదీయడంతో బాధితులు అసహనానికి గురయ్యారు. ఈ విషయాన్ని ఎస్సై కి ఫిర్యాదు చేయగా ఎస్సై మరో కానిస్టేబుల్ తో ఫిర్యాదు రాయించటం గమనార్హం. స్టేషన్కు వచ్చే బాధితులపట్ల అమర్యాదగా ప్రవర్తించటం సవాలక్ష ప్రశ్నలు వేసి విసిగించటం గంటల తరబడి స్టేషన్లో కూర్చోబెట్టటం పొన్నూరు అర్బన్ స్టేషన్లో పరిపాటిగా మారింది. ఇప్పటికే పొన్నూరు అర్బన్ స్టేషన్ పై జిల్లా వ్యాప్తంగా బ్యాడ్ మార్క్ ఉండటం అందరికీ తెలిసిందే.. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం "ఫ్రెండ్లీ పోలీస్"తీసుకొచ్చింది. స్టేషన్ సిబ్బంది అందుకు విరుద్ధంగా సిబ్బంది ప్రవర్తించటం బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్టేషన్ కి వెళ్లాలంటే ఓంకింత వెనకడుగు వేయటం పై స్టేషన్ సిబ్బంది పనితీరు ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు విచారించి సత్ప్రవర్తనతో ఫిర్యాదుదారుల పట్ల మెలిగే విధంగా తర్ఫీదు ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## లెక్కకు మిక్కిలి అవార్డులు.. సన్మానాలు-సత్కారాలు..... మేజిక్ రాజాకు పీసీ సర్కార్ మెమోరియల్ మరో అవార్డ్...




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం :ఫిబ్రవరి 28. ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను మరో అవార్డు వరించింది. ఇప్పటికే లెక్కకు మిక్కిలి అవార్డులు.. సన్మానాలు-సత్కారాలు అందుకున్న మేజిక్ రాజా ఖాతాలో మరో అవార్డు చేరింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాలికునిగా, కవిగా, వ్యాఖ్యాతగా, నటుడిగా, వెంట్రిలాక్విస్ట్ గా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రతిభ కనబరుస్తూ, ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలు అందించినందుకుగాను అతిథులు మేజిక్ రాజాను గజమాలతో ఘనంగా సన్మానించి, పీసీ సర్కార్ (సీనియర్) మెమోరియల్ అవార్డును అందజేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆర్కే వండర్ వరల్డ్, తెలంగాణ మేజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించిన వరల్డ్ మెజీషియన్స్ డే వేడుకలలో..హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఇంద్రజాలికులు బీవీ పట్టాభిరాం, మేజిక్ స్టార్ బోస్, సీవీ రమణ, మర్రి రమేష్, స్టిక్ మనోహర్, నాగేశ్వర్ రావు, జీ.రఘుబాబు, డా. రమ్యశ్రీ, ఆంజనేయులు, కళ్యాణ్, ఫణిమాధవ్ కస్తూరి తదితరులు మేజిక్ రాజాను గజమాలతో ఘనంగా సన్మానించి, పీసీ సర్కార్ (సీనియర్) మెమోరియల్ అవార్డ్ ను అందజేసి, అభినందించారు. కాగా ఉభయ




తెలుగు రాష్ట్రాలలో పలువురు ప్రతిభావంతులు, సీనియర్ ఇంద్రజాలికులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా.. గోదావరిఖనికి చెందిన మేజిక్ రాజాకు చోటుదక్కడం విశేషం. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ.. భారతీయ ఇంద్రజాలాన్ని అంతర్జాతీయ వేదికపై సగర్వంగా నిలిపిన పీసీ సర్కార్ (సీనియర్) పేరిట అవార్డును అందుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. కాగా రాజా అవార్డును అందుకోవడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతన జీవోలను సవరించి, అమలు చేయాలి....

సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 28. రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతన జీవోలను సవరించి, అమలు చేయాలని, సిఐటియు రాష్ట్ర కమిటీ 2025 మార్చి1-7 వరకు జరప తలపెట్టిన క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కోరుతూ, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం 26000/- రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 మార్చి 1వ. తేదీ నుండి 7వ. తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా, జరిగే కనీస వేతనాల క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కే రాజ్ కుమార్, నారాయణ, సంపత్,వెంకన్న, శ్రీనివాస్, పరమేష్, భూమయ్య, భాస్కర్, శ్రీనివాస్, మల్లయ్య, రాజేశం,పోచయ్య పాల్గొన్నారు.

## ఇది నిర్మాణాత్మకమైన బడ్జెట్ - బాపట్ల ఏమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల (జనం రిపోర్టర్ ):నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి,సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా శజలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు.బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు,అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల జిల్లా కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన హర్షణీయమని అన్నారు.ఉద్యాన పంటలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని చెప్పారు.సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నరేంద్ర వర్మ అన్నారు.బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని నరేంద్ర వర్మ తెలిపారు.ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రులకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు.

## యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 28. జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ.. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో



విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయురాలు ప్రమీల ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద పరిష్కారానికి గులేరు ను తయారుచేసి విద్యార్థులకు ప్రదర్శించి చూపించారు. గులేరు సహాయంతో కోతుల బెడద తొలగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 01 -మార్చి-2025

## ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు



బాపట్ల(జనం రిపోర్టర్ ):అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50వేల 965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుందన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో 1,430 పాఠశాలలు ఉండగా 18 అంశాలలో పరిమితులను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయ కల్పనలో అన్ని పాఠశాలకు 5 స్టార్ ర్యాంకింగ్ ఉండాలన్నారు. నాలుగు స్టార్ ల ర్యాంకింగ్ పొందిన పాఠశాలలు జిల్లాలో 150 ఉన్నాయన్నారు. మిగిలినవి ఆ స్థాయిలోకి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు.మాతృ మరణాల నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2024 సంవత్సరంలో 43.14% మాతృ మరణాలు జిల్లాలో నమోదు కాగా, శిశు మరణాలు 4.31 శాతం నమోదు అయ్యాయన్నారు. మాతృ, శిశు మరణాల నివారణపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కాగానే తక్షణమే ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే వైద్యశాలల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. కుష్టు వ్యాధి సర్వేలో 14.55 లక్షల మందిని పరిశీలించగా 12 కేసులు నమోదయ్యాయన్నారు. వారికి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్ సి డి సి సర్వే వేగంగా చేయాలన్నారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడమే ప్రామాణికమని ఆయన వివరించారు.ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం - కలెక్టర్ సత్య ప్రసాద్

### టీఎస్ జేయు ఆధ్వర్యంలో

### జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించడానికి వినతి పత్రం అందజేత..



జగిత్యాల,(జనం రిపోర్టర్ ):జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్నటువంటి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరం అని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా



ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్, గట్ల శ్రీనివాస్, దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నాగేష్, బెజ్జరాపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జరాపు శ్రీనివాస్, చొక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సైన్స్ డే



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి ఎం జె పి హనుమకొండ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఈరోజు సైన్స్ డే సెలబ్రేషన్ వేడుకలను నిర్వహించడం జరిగింది విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టను సంజనాత్మకంగా తయారుచేసి ప్రతి ప్రాజెక్టును ఎంతో నైపుణ్యంతో తయారుచేసి ప్రదర్శించారు దీనిని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్ ప్రతి ప్రాజెక్టును తిలకించి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సివి రామన్ జన్మదినంగా నేషనల్ సైన్స్ డే జరుపుకోవడం జరుగుతుందని దీనిని గురించి పూర్తి వివరణతో సైన్స్ పట్ల ఆసక్తి చూపించిన ప్రతి విద్యార్థి సైంటిస్ట్ లాగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా సివి రామన్ లాగా ఎంతో కృషిచేసి గొప్ప పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీలను ముంచే అక్రమ పోలవరం ప్రాజెక్ట్ కట్టవద్దు...

### ఒడిస్సాలో పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక భారీ నిరసన సభ

### మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో వామపక్ష నేతలు ముఖాముఖి



ఎటపాక (జనం రిపోర్టర్ ):చింతూరు ఫిబ్రవరి 28. ఆదివాసీలను నిండా ముంచే అక్రమ పోలవరం ప్రాజెక్టును నిర్మించవద్దని సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేస్తూ అడవి తల్లిని నమ్ముకొని ఉన్న ఊరుని దూరం చేస్తున్న ప్రాజెక్టు తమకు వద్దంటూ ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా మోటు తాలూకా కేంద్రంలో క్రీడా మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ




వేలాదిమంది నిరసనకారులతో విజయవంతమైనది. తొలుత శబరి పవిత్ర జలాలను గిరిజన స్త్రీలు కుండలతో మోసుకొని వచ్చి రెండు కిలోమీటర్లు దూరంలో ఏర్పాటుచేసిన సభ వేదిక వద్ద ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ వద్ద జలాభిషేకం చేసి సభ ప్రారంభించారు. తెలంగాణ జానపద నృత్య కళాకారులు డప్పు వాయిద్యాలతో పోలవరం నిరసన గేయాలను ఆలపించారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ము నృత్యాలతో నిరసన సభకు విచ్చేసిన నాయకులకు స్వాగతం పలికారు. నిరసన సభను ఉద్దేశించి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రదీప్ మాంజి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె కె సి టి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ మోటు తాలూకాలోని 12 గ్రామ పంచాయతీలలో తాతల కాలం నుండి భూములను నమ్ముకొని అడవి తల్లిని ఆసరాగా చేసుకొని జీవిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతున్నారని నేటికీ వారికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి భరోసా కల్పించకపోవడం బాధాకరమన్నారు. పక్కనే 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొరుగు రాష్ట్రం ఆంధ్రాలో ప్యాకేజీ పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ప్యాకేజీ నిధులను తీసుకువస్తుందని పునరావాస కార్యక్రమం కూడా ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలో ఆంధ్ర సరిహద్దున ఉన్న మోటు తాలూకా పరిధిలోని ఆదివాసి గ్రామాలు ప్రతి సంవత్సరం వరదలకు ముంపునకు గురై వారి పంటలు ఆస్తులు నష్టపోతున్నారని వారిని పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా పరిహారం ప్యాకేజీ అందించిన తర్వాతే ప్రాజెక్టు కట్టాలని ఖరాఖండిగా తీర్పు చెప్పినా కానీ దానికి విరుద్ధంగా ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఆదివాసీలను నట్టేట ముంచుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం తెలంగాణ ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆదివాసి రాష్ట్ర నాయకులు చందా లింగయ్య నేరుగా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో మాట్లాడుతూ ఆదివాసీలు నమ్ముకున్న అడవి తల్లి నీ దూరం చేసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేసే కట్టడం పోలవరం అని గిరిజనులకు న్యాయం చేయాలని దీనిపై అనేక సమరశీల పోరాటాలు కూడా గతంలో చేయడం జరిగినది అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఉనికిని కాపాడే చర్యలు చేపట్టాలని లేకుంటే ఆదివాసీ లలిత ఏకమై తిరుగుబాటుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలుపుతూ తాము చేసే పోరాటానికి తమ మద్దతు కావాలని నవీన్ పట్నాయక్ను కోరినారు. నాయకుల న్యాయమైన డిమాండ్లకు నవీన్ పట్నాయక్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా కానీ ప్రతిపక్షంగా శాసనసభలో ఆదివాసీలకు జరిగే అన్యాయంపై ఖచ్చితంగా ప్రశ్నిస్తామని ఆదివాసీలకు పోలవరం ప్రాజెక్టు వలన కలిగే ముప్పును ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి కేంద్రానికి నివేదిక పంపిస్తామని ఆదివాసీలు చేసే న్యాయమైన పోరాటానికి తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. గతంలో కూడా తమ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పోలవరం ముంపు విషయంలో లిఖితపూర్వకంగా తెలియజేసి అనంతరం స్వయంగా ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అన్నారు. ప్రాజెక్టు ప్రభావంతో ముంపుకు గురయ్యే ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేసే వరకు తాను అవిశ్రాంతంగా పోరాటం చేస్తానని గిరిజన హక్కులు కాపాడేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. అనంతరం పలువురు మాజీ మంత్రులు మాట్లాడుతూ పోలవరం విషయం కేవలం రాష్ట్రానికి కాదని కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉందని బహుళార్థక ప్రాజెక్టు కట్టడం దేశానికి మంచిదైన ముంపుకు గురయ్యే నిర్వాసిత కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా పరిహారం చెల్లించాలని నష్టాన్ని అంచనా వేసి అధికారులను ముంపు ప్రదేశాలకు తక్షణమే పంపి సర్వేలు నిర్వహించి నివేదికలకు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ తరహాలో పరిహారం పునరావాసం కల్పించాలని ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనోజ్ మడకామి, మాజీ మంత్రి పద్మిని ధ్యాన్, మాజీ మంత్రి రవి నారాయణ, కోరాపుట్ పీసీసీ అధ్యక్షులు ఈశ్వర పాణిగ్రహి, ఆమ్ ఆద్మీ మల్కనగిరి అధ్యక్షులు రమేష్ చంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు మొన్న ఖాన్, మాజీ ఎంపీ ప్రతి మాజీ, గ్రామ పెద్దలు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# నార్పల మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా...

### అక్రమ ఇసుక రవాణాపై చోద్యం చూస్తున్న అధికారులు..?

### అక్రమ ఇసుక రవాణే ఆదాయ వనరుగా మార్చుకుంటున్న నాయకులు...!






శింగనమల నియోజకవర్గం/ నార్పల మండలం ఫిబ్రవరి 28 జనవరి(జనం న్యూస్):నార్పల మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని పలు విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా పట్టపగలే నార్పల పట్టణంలో యదేచ్ఛగా అక్రమ ఇసుకను ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా ఆగకుండా కొనసాగుతోంది. కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణాను తమ ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇసుక అక్రమ రవాణా బట్టి చూస్తే ఆ రెండు మండలాల అక్రమ ఇసుక వ్యాపారస్థులు ఓకటయ్యారా...?ఎవరి వాటాలు వారికి అందుతున్నాయన్న అనుమానాలు రాకమానవు.నార్పల మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు తమ కళ్ళ ఎదుటనే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నామ మాత్రంగా చర్యలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టలేని అధికారులు తీరు పలువురి విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. దీనికి తోడు 15 రోజులకి, నెలరోజులకి ఎవరి వాటాలు వారికి అందుతున్నాయి కాబట్టే ఎవరు నోరు మెదపడం లేదని మండల ప్రజలు, రైతులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నార్పల మండలం ఇసుక రవాణాకు పెట్టింది పేరుగా నిలుస్తోంది. శింగనమల మండలంలోని పెద్ద జలాలపురం, చీలేపల్లి,సోదనపల్లి, పోతురాజుకాలువ, పెరవలి, సలకంచెరువు, కొరివిపల్లి. జూలాకాలువ సమీప ప్రాంతాల నుండి వాగులు, వంకలు, నదులు, పొలంగట్ల నుండి ఇసుక పుష్కలంగా దొరుకుతుంది. అతి తక్కువ కాలంలో అతి తక్కువ పెట్టుబడితో అక్రమ ఇసుక రవాణాతో ఎక్కువ లాభాలు గడించడంతో పాటు లక్షలు దండుకుంటున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.అయితే కొన్ని గ్రామాలలో ఇప్పటికే ఆగ్రామాల ప్రజలు, రైతులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం జరిగింది. అక్రమ ఇసుక రవాణాతో సమీపంలోని బోరు బావులు ఎండి పోవడంతో పాటు తాగు, సాగునీటికీ తీవ్ర ఇబ్బందులు వస్తాయని గమినించి ఇసుక రవాణాను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆ రెండు మండలాల ఇసుక వ్యాపారస్థులు ఓకటయ్యారా ...?**

ఇదేదో సినిమా డైలాగులాగా వున్న ఇది నిజమేనండోయ్. నార్పల, శింగనమల మండలాల ఇసుక వ్యాపారస్థులు ఒకటయ్యారని చెప్పవచ్చును. ఎందుకంటే నార్పల మండలంలో ఇసుక చాలా తక్కువగా లభిస్తోంది. కానీ ఇసుక వ్యాపారం ఎక్కువగా వుంటుంది. శింగనమల మండలంలో ఇసుక పుష్కలంగా లభిస్తుంది. కానీ ఇసుక అమ్ముడు పోయేది తక్కువగా వుంటుంది. అందుకనే రెండు మండలాల ఇసుక వ్యాపారస్థులు, ట్రాక్టర్లు, టిప్పర్ల యాజమాన్యులు ఒకటై అంతా కలిసి రెండు మండలాల నుండి 24 గంటలు అక్రమ ఇసుక రవాణా చేస్తూ లక్షలు గడిస్తున్నారనే విమర్శలున్నాయి. శింగనమల మండలం నుండి నార్పల మండలంలో అక్రమ ఇసుకను రవాణా చేసి శింగనమల వ్యాపారస్థులు అమ్మవచ్చును. దానికి నార్పల మండల వ్యాపారస్థులు ఏటువంటి అభ్యంతరం తెలపకూడదు. అలాగే నార్పల మండల ఇసుక వ్యాపారస్థులు శింగనమల నుండి అక్రమ ఇసుక రవాణా చేసుకోవచ్చును. దీనికి శింగనమల మండల వ్యాపారస్థులు అడ్డు చెప్పకూడదన్న ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నాఅధికారులు చోద్యం చూస్తున్నారా...? ప్రభుత్వ ఆదాయ వనరులకు ఇబ్బంది లేకుండా మరియు ప్రభుత్వ ఆదాయ వనరులు అక్రమంగా తరలిపోకుండా చూసుకోవాల్సిన అధికారులు అక్రమ ఇసుక యదేచ్ఛగా తరలిపోతున్న నిజంగానే చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన సంబంధిత శాఖల అధికారులు మరియు పోలీస్ శాఖ వీరందరు కూడా వారి కళ్ళ ఎదుటనే అక్రమంగా ఇసుక రవాణా అవుతున్న పట్టించుకోక పోవడంపై సర్వత్రా పలు విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అక్రమ ఇసుక రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నార్పల మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# కిట్స్ వరంగల్ లో జాతీయ సైన్స్ డే సెలబ్రేషన్స్

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): కిట్స్ వరంగల్ లో జాతీయ సైన్స్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది సివిల్ సెమినార్ హాల్‌లో సైన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ మరియు ఇన్నోవేషన్ కోసం విక్షిత్ భారత్ కోసం భారతీయ యువతకు సాధికారత అనే అంశంపై సెమినార్ నిర్వహించారుకిట్స్ వరంగల్ లో ఫిజికల్ సైన్సెస్ పియస్ విభాగము వారు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ కౌన్సిల్ ఐఐసి6.%వా%, తో కలిసి సంయుక్తంగా సైన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ మరియు ఇన్నోవేషన్ కోసం విక్షిత్ భారత్ కోసం భారతీయ యువతకు సాధికారత అనే అంశంపై సివిల్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంను జాతీయ సైన్స్ డే సందర్భంగా సివిల్ సెమినార్ హాల్‌లో కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యు లో నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి






తెలిపారు.దీనిని ముఖ్య అతిథి,ఎన్ఐటీ వరంగల్ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పత్రి వెంకట శ్రీలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా ముఖ్య అతిథి,ఎన్ఐటీ వరంగల్ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పత్రి వెంకట శ్రీలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు.కొత్త సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కోవడానికి తాజా పరిశోధన కార్యకలాపాలను ఆమె వివరించారు.క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్ ఇంజనీరింగ్ మరియు ఆస్ట్రోబయాలజీ యొక్క కొన్ని ఇటీవలి పురోగతులు మరియు అనువర్తనాలను ఆమె వివరించారు.ఘన, వాయు, ద్రవ మరియు జీవ రంగాలకు సంబంధించిన జ్ఞాన వ్యవస్థ కలయిక సైన్స్ అని ఆమె తేల్చింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యను అభిరుచితో అభ్యసించాలి కానీ పలానా ఇంజనీరింగ్ పేరుతో కాదు అని తద్వార మీ ఆశయ సాధన తో జీవితం ఫల ప్రదం అవుతుంది అని విద్యార్థులకు సూచించారు.మీ సంతకం ఆటోగ్రాఫ్‌గా మారితేనే విజయం సాధించినట్లు అని బల్ల గుద్దినట్లు తెలిపి ముగించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, మరియు అదనపు కార్యదర్శి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఫిజికల్ సైన్సెస్ విభాగం కార్యనిర్వాహక అధ్యాపక బృందంను మరియు విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని జాతీయ సైన్స్ డే ను నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, హెడ్, ఐస్క్వేర్ ఆర్ ఈ, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ హెడ్ డాక్టర్ హెచ్. రమేష్ బాబు,ఎం అండ్ హెచ్ విభాగం హెడ్, డాక్టర్ కె. శివశంకర్, అసోసియేట్ ప్రొఫెసర్లు: డాక్టర్ డి. ప్రభాకర చారి, డాక్టర్ టి. మధుకర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర , ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, డాక్టర్ ఇ. కళ్యాణ్ రావు, డాక్టర్ పి. శ్రీనివాస్ రావు మరియు కిట్స్ వరంగల్ ఎన్ ఎస్ ఎస్, మరియు పి ఎం సి.విద్యార్థి ప్రతినిధులు,అధ్యాపకులు, సిబ్బంది, 200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## మేరు కులస్తులు ఆకలి కేకలు దుర్భార జీవితాలు....
## పెద్దపల్లి జిల్లా జెఏసి కన్వీనర్ గూడూరు లవన్ కుమార్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 28. రామగుండం పట్టణంలో ఫిబ్రవరి 28 తారీకు ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా జెఏసి కన్వీనర్ మాట్లాడుతూ.. మేరుకులస్తులు కులవృత్తి ఆధారపడి జీవిస్తున్న రెడీమేడ్ వల్ల కుట్టు పని లేక దుర్భార జీవితాలు గడుపుతున్నరు. మేరు కుటుంబాలు కుట్టు మిషన్ కూర్చొని కుట్టడం వల్ల 8 గంటలు ఎన్నో ఆరోగ్య సమస్యలు రావడం, వాటి వల్ల కంటి చూపు సమస్య, నడునొప్పి, కిడ్నీల సమస్యలతో కొట్టు మెట్టాడుచున్నారు. కనుక 50 సంవత్సరాలు నిండిన వాళ్లకు పింఛన్ ఇవ్వాలి, ప్రభుత్వం పథకాలు అందడం లేదు మేరు కులస్తులకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి, టైలర్ షాప్ లకు ఉచిత కరెంటు ఇవ్వాలి, బ్యాంకులో వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని మేరు జేఏసీ పెద్ద పెల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్ ప్రభుత్వాని కోరారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌పై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహణ



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ):కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ కిట్స్ డబ్ల్యూ నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎన్ ఎస్ ఎల్ సి తో కలిసి హైదరాబాద్‌లోని కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌పై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. దీనిని ముఖ్య అతిథి,ఎన్ ఎస్ ఎల్ సి డిప్యూటీ మేనేజర్, హైదరాబాద్,



టి. ముత్తుకుమరన్ మరియు గౌరవ అతిథి,ఎన్ ఎస్ ఎల్ సి హైదరాబాద్,వ్యవస్థాపక నిపుణుడు జి. వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా, హైదరాబాద్‌లోని ఎన్ ఎస్ ఎల్ సి డిప్యూటీ మేనేజర్ టి. ముత్తుకుమరన్ హాజరైన ఈ సందర్భంగా, విద్యార్థి సమాజ ప్రయోజనం కోసం వ్యవస్థాపకత, ఇంటర్న్‌షిప్‌ల ప్రాముఖ్యతను వివరించారు.ఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు.ఈ చొరవ విలువైన నిర్వహణ మరియు సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం ద్వారా వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచుతుందని, మరియు వారు యువ వర్ధమాన ఇంజనీర్ల ప్రయోజనం కోసం విద్యార్థుల ప్రాజెక్ట్‌లు, ఆవిష్కరణలను రూపొందిస్తుంది అని కూడా ఆయన పేర్కొన్నారుగౌరవ అతిథిగా విచ్చేసిన ఎన్ ఎస్ ఎల్ సి హైదరాబాద్‌లోని వ్యవస్థాపక నిపుణుడు జి. వాసు మాట్లాడుతూ, అధిక సి టిసి ఉద్యోగ అవకాశాలను సాధించడానికి ఆవిష్కరణలు మరియు అధునాతన సాంకేతికతల కోసం వ్యవస్థాపకత నేటి అవసరం అని అన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. 2023-24 సంవత్సరానికి భారతదేశం అంతటా 127 ప్రతిష్టాత్మక పరిశ్రమల నుండి ఇంటర్న్‌షిప్‌లను పూర్తి చేసిన 1500 మంది కిట్స్ వరంగల్ విద్యార్థులు ఉన్నారు, విద్యార్థి సమాజం వ్యవస్థాపకత పై దృష్టి సారించి, ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా మారాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆయన ముగించారుఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ మాజీ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, మరియు అదనపు కార్యదర్శి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ క్యాంపస్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌పై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించిందని కిట్స్ వరంగల్ఐ3సిఅధ్యాపకులనుఅభినందించారు ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ఐ3సి సెల్, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఎంఓయూల ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. రఘోత్తమ్ రెడ్డి, హెడ్, ఐస్వేర్ ఆర్ ఈ, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, కిట్స్ వరంగల్ ఐ3సి ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, డీన్‌లు, అన్ని హెడ్‌లు, ఫ్యాకల్టీ విభాగం కోఆర్డినేటర్లు, డాక్టర్ ఎస్. చంద్రమౌళి, డాక్టర్ బి. రాజు, శ్రీ ఎస్. శ్రీలక్ష్మి పావని తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ భవనంలో
## తాత్కాలికంగా శంకర్పల్లి పోలీస్ స్టేషన్: శ్రీనివాస్




రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): శంకర్పల్లి శంకర్పల్లి పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థలో ఉండటంతో తాత్కాలికంగా అంబేడ్కర్ భవనంలో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని రాజేంద్రనగర్ %ఀజూ% శ్రీనివాస్ వెల్లడించారు.శంకర్ పల్లి బస్ స్టాప్ వెనకాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అంబేడ్కర్ భవనంలో శంకర్పల్లి పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, ఈరోజు నుంచి అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు ఇక్కడే కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ ఏసిపీ వెంకటరమణ గౌడ్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, డిఐ సమరం రెడ్డి, మొకిలా సిఐ వీరబాబు గౌడ్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు
## ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సింగరేణి రెస్క్యూ బృందం...
### రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్



రామగుండం:(జనం రిపోర్టర్ ): టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి సింగరేణి బృందాలకు తోడుగా, సాహసోపేతంగా సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్.ట్రాక్ పై నిలిచిన బురద మట్టిని కూడా వేగవంతంగా తొలగిస్తున్న బృందాలుఈ పనులు నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు చేస్తున్నారు.ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు.అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు.సింగరేణి భవన్, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ చైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్. డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి చైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఇచ్చిన పనిని సమర్ధంగా పూర్తి చేయాలని సంస్థ చైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు.ఇదిలా ఉండగా ఎన్డీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్ధంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్ధంగా ముందుకు సాగుతున్నాయి.శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని చైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.

## శంకర్‌పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం కోటి శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో గల కాళికామాత ఆలయంలో టైలరింగ్ సభ్యులంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే ను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ అన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ, కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ, టైలరింగ్ చేసే ప్రతి ఒక్కరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందాలని కోరారు. ఈ సందర్భంగా మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్, యాదయ్య, బిక్షపతి, రాజు, శ్రీనివాస్, ప్రభు, వెంకట్రావు, మహేష్ కుమార్, రమేష్ కుమార్, సురేష్ కుమార్, పద్మయ్య, రాములు, రవి, ఆరిఫ్, సాదత్, టవర్ సతీష్, శంకర్, శ్రీను, ప్రసాద్, శ్రీరామ్, మదన్ ఉన్నారు.

## అమరచింతలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత




అమరచింత వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం పోలీసులు అక్రమంగా తరలిస్తున్న ఐదు టన్నుల రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నారు. ఎస్సై సురేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణ అనే వ్యక్తి ఐదు టన్నుల బియ్యాన్ని పట్టణంలోని కాళికా మాత దేవాలయ సమీపంలో తరలించేందుకు ప్రయత్నిస్తుండగా తమ



సిబ్బందితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. మినీ డీసీఎం ఏపీ 13 డబ్ల్యూ 8 0 4 నెంబరు గల వాహనంలో 101 బ్యాగు ల రేషన్ బియ్యాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తుండగా తమ సిబ్బందితో పట్టుకున్నామన్నారు. రేషన్ బియ్యం తో పట్టుబడిన వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి కృష్ణపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఈ రేషన్ బియ్యాన్ని జిల్లా విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు పంచనామా నిర్వహించారని తెలిపారు. 101 బ్యాగులు ఐదు టన్నులు 4970 కేజీల బియ్యం ఉన్నట్లు విజిలెన్ అధికారులు నిర్ధారించారని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం విజిలెన్స్ అధికారులకు స్వాధీనం చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నార్పలలో కొనసాగుతున్న పీ4 సర్వే





శింగనమల నియోజకవర్గం,/ నార్పల మండలం (జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సచివాలయ ఉద్యోగులు పీ4 సర్వేలో తమ క్లస్టర్‌లోని కుటుంబాలకు సంబంధించిన 27 రకాల ప్రశ్నల్ని నింపాల్సి ఉంటుంది. వారి లాగిన్‌లో ఆయా కుటుంబాల వివరాలు ఉంటాయి. ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులున్నారా? కరెంటు బిల్లు ఎంత వస్తుంది? నీళ్ల కనెక్షన్ ఉందా లేదా? సెల్‌ఫోన్ ఉందా? రేషన్‌కార్డు ఉందా?.. ఇలా అనేక రకాల ప్రశ్నలకు సమాధానాలను నింపుతారు. ఆ ఇంటి సభ్యుడి బయోమెట్రిక్ లేదా ఓటీపీ ద్వారా ఈ సర్వే పూర్తి చేస్తారు.

### పీ4 విధానం అంటే....

సీఎం అయ్యాక చంద్రబాబు కుప్పంలో రెండుసార్లు పర్యటించారు. అప్పుడే పీ4 గురించి ప్రస్తావించారు. పేదలకు సాయం చేసేందుకు ఉన్నతస్థాయి పారిశ్రామికవేత్తలు,ఆయా ప్రాంతాలకు చెందిన ఎన్నారైలు ముందుకు వస్తున్నారని.. వారందరినీ పీ4 విధానంలో ఒకే గొడుగు కిందికి తెస్తామని చెప్పారు. వారందరి సహకారంతో ఆయా కుటుంబాలను అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జిల్లా అదనపు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అమలు పైఉన్నతాదికారులతో కలిసి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ లు, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, సకాలంలో బస్సులు, వైద్య , మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆమెతెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లేఅవుట్లను, ప్లాట్లను పరిశీలించి ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మార్చ్ 5 నుండి మార్చ్ 25 వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, విద్యుత్ శాఖ ఎస్.ఇ. నీలావతి, వైద్య, పోస్టల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొన్నూరులో మిస్సింగ్ కేసు నమోదు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం మిస్సింగ్ కేసు నమోదయింది. అర్బన్ ఎస్ఐ శ్రీహరి కథనం ప్రకారం పట్టణంలోని 23వ వార్డు చెందిన చింత ప్రదీప్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ గత 20 రోజుల క్రితం తమలపాకు లోడుతో తుని పట్టణానికి వెళ్లాడు. 20 రోజులైనా తిరిగి రాకపోవడంతో తల్లి చింత కుమారి లారీ ఓనర్లను విచారించిన ఆచూకీలభ్యం కాకపోవటంతో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సైతెలిపారు.

## రాజవొమ్మంగిలో బస్ షెల్టర్,టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి.
## గిరిజన సంఘం డిమాండ్.



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుంజం జగన్నాథం,కొండ్ల సూరిబాబు లు శుక్రవారం డిమాండ్ చేశారు.రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ బస్ స్టాండ్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక తాహాశీల్దార్ అల్లు సత్యనారాయణకు గిరిజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొండ్ల సూరిబాబు,కుంజం జగన్నాథం మాట్లాడుతూ. రాజవొమ్మంగి నుండి నర్సీపట్నం,అలాగే ఏలేశ్వరం, రంపచోడవరం వంటి ప్రాంతాలకు నిరంతరం ఇదే రహదారి మీదుగా వందలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని ప్రయాణికులకు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా బస్సు షెల్టర్ తొలగించారని దీంతో ప్రయాణికులు ఇక్కట్లు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బస్ షెల్టర్ వద్ద టాయిలెట్స్ సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని టాయిలెట్స్ దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల లోపు ఎక్కడా లేవని ప్రయాణికుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణం ప్రయాణికులకు అనుకూలమైన బస్సు షెల్టర్,అలాగే టాయిలెట్స్ ఏర్పాటు చేయడంతో బాటు వేసవి నేపథ్యంలో ప్రయాణికులు దాహతి తీర్చుకునేందుకు వీలుగా తాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తామని తహశీల్దార్ అల్లు సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి.రామరాజు తదితరులు ఉన్నారు

## విజేత ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్
## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని
## విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని విజేత ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యు కేజీ నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని,




విద్యార్థులు పలు సైన్స్ ప్రదర్శనలను పాఠశాలలో ప్రదర్శించారు. సోలార్ సిస్టం, కాలుష్యం, ట్రాఫిక్ రూల్స్ ,రోబోటిక్, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి రకరకాల ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించి వాటి గురించి వీక్షకులకు వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో వైజ్ఞానిక, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. యు కేజి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు అద్భుత వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారని తెలిపారు. ఒక్కో విద్యార్థి సోలార్, కాలుష్యం, ట్రాఫిక్ రూల్స్, రోబోటిక్, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ఎలాంటి కాలుష్యం ఏర్పడుతుందని దానిపై విద్యార్థులు క్షుణ్ణంగా ఇంటిదగ్గర ఆలోచించి వైజ్ఞానిక ప్రదర్శనలు పాఠశాలలో ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల వైద్యాధిక ప్రదర్శనను పట్టణంలోని ప్రముఖులు దర్శించి తెలుసుకున్నారని అన్నారు. విద్యార్థుల ప్రతిభను పట్టణంలోని మేధావులు విద్యా అభిమానులు అభినందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోహన్ ఉపాధ్యాయులు సురేష్ ,ఆవేజ్ ,ఆయేషా, అమీన్, ఎస్తర్ రాణి పద్మావతి పాల్గొన్నారు.

## మక్బూల్ బేగ్ ను అభినందించిన మాజీ కౌన్సిలర్ నయుం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అంజుమాన్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది, మబ్బుల్ బేగ్ ను శుక్రవారం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ నయూం భాషా అభినందించారు. అంజుమాన్ కమిటీ ద్వారా పేదలకు సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కమిటీ అధ్యక్షుడు మక్బూల్ బేగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## జడ్డంగి శ్రీ భ్రమరాంబికా సమేత
## మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన



రాజవొమ్మంగి,:(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం వద్ద జడ్డంగి పంచాయితీ రేవటిపాలెం వాస్తవ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు భక్తులకు ఉత్సవ మూడవరోజు భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి స్వామి వారి భక్తులు సుమారు 2000 మంది హాజరయ్యారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమం ఏర్పాటుపై డిఇఓ వై మల్లేశ్వరరావు కి ఆలయ కమిటీ సభ్యులు, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ తదితరులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com